## విగ్రహ ప్రతిష్ఠాపనలో మంత్రి మల్లారెడ్డి



**మేడ్చల్ ఫిబ్రవరి25,ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధల అలవర్చుకోవాలని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు.శనివారం మేడ్చల్ మున్సిపాలిటీలోని తుమ్మ చెరువు కట్టపై మైసమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.శనివారం విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిథి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే అందరికి సర్వశుభాలు కలుగతయాని అన్నా రు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దీపకా నర్సింహా రెడ్డి,వైస్ చైర్మన్ రమేష్,కౌన్సిలర్లు ,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## రాజీవ్ స్వగృహ వేలం భూములను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

**వికారాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి బిలాదాఖలా సర్వే నెంబరులోని రాజీవ్ స్వగృహకు వేలం భూములను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ పరిశీలించారు. ఈ భూముల్లో రోడ్లు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ విజయ కుమారి,రాజీవ్ స్వగృహ జీఎం నరేందర్ రెడ్డి,తహశీల్దార్ వహీదాఖాతూన్ ఉన్నారు.



రాజీవ్ స్వగృహ వేలం భూములను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

# అధికారులు ప్రజలకు సహకారం అందించాలి

**-విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అంగన్‌వాడి టీచర్ సస్పెండ్**
**-భోజన నాణ్యత పర్యవేక్షణ లోపంతో ఉపాధ్యాయురాలికి మెమో**
**-పల్లె ప్రగతిలో చేపట్టే ప్రతి పనిని 100శాతం నిర్వహించాలి**
**-జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్



బాలింతలకు సూచనలు అందిస్తున్న కలెక్టర్

**కుల్కచర్ల ఫిబ్రవరి25ప్రభాతవార్త :**
గ్రామాల్లో ఉండే పేద ప్రజానీకానికి ప్రభుత్వ అదికారులు,సర్పంచులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ గ్రామంలో హెచ్చరించారు.శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని పీరంపల్లి గ్రామాన్ని ట్రైనీ కలెక్టర్ సంచిత్ అగర్వాల్‌తో కలిసి ఆయన అకస్మికంగా పర్యటించారు.గ్రామంలో చేపట్టిన పల్లె ప్రకృతి వనం, వైకుంటదామం,నర్సరీ,డంపింగ్‌యార్డ్,ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించి వంటశాల గది,పిల్లలకు వడ్డించే భోజనం నాణ్యతను పరిశీలించారు.అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు,బాలింతలకు భోజనం గుడ్లు బాలామృతం సరిగ్గా ఇవ్వడం లేదని గ్రామస్థులు నేరుగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.దీనిపై తక్షణం స్పందించిన కలెక్టర్ అంగన్‌వాడ కేంద్రంలో రికార్డులను పరిశీలించి విది నిర్వహణలో నిర్లక్ష్యం మహించినట్టుగా గుర్తించి టీచర్ వెంకటమ్మను సస్పెండ్ చేశారు.ప్రాథమిక పాఠశాలలో భోజన నాణ్యతలో లోపాన్ని గుర్తించిన కలెక్టర్ పర్యవేక్షణ లోపం కారణంగా ఉపాద్యాయు రాలికి మెమో జారి చేశారు.మరొక్కసారి ఇలాంటివి పునరావృతం అయితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని మండల విద్యాదికారిని ఆయన హెచ్చరించారు.

**అభివృద్ధి పనుల పర్యవేక్షణ**
గ్రామంలో పల్లె ప్రగతిలో బాగంగా నిర్వహిస్తున్న నర్సరీ,వైకుంటదామం, డంపింగ్‌యార్డ్,పల్లె ప్రకృతివనంను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు.పల్లె ప్రకృతి వనం లో చేపట్టే పనులపై అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పల్లె ప్రగతి లక్ష్యాలు అన్నింటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ప్రకృతి వనంను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా ఎప్పుడూ పచ్చగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వాచర్లు(వన సంరక్షకులు)సరిగా పనిచేయనట్లైతే కొత్తవారిని నియమించుకోవాలని ఎంపిడిఒకు ఆయన సూచించారు.డంపింగ్ యార్డులలో తడి పొడి చెత్తను ఎప్పటికప్పుడు వేరు జేసుకోవాలని కంపోస్ట్ షెడ్డులో ఎరువులను తయారుచేసుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. నర్సరీలలో పెరుగుతున్న మొక్కలను ఏపుగా పెరిగేలా వాటిని సంరక్షించాలని వచ్చే హరితహరం వరకు నాణ్యమైన మొక్కలను సిద్ధం చేయాలని అన్నారు.వైకుంటదామాలను వాడుకలోకి తీసుకువచ్చి వాటిని పార్కులుగా తీర్చిదిద్దాలని పది రోజుల్లో పనులు పూర్తిచేసి వాడుకల్లోకి తీసుకురానట్లయితే మండల అధికారులతో పాటు సంబందిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

**గర్భిణులకు ప్రభుత్వ భాద్యులు సహకారం అందించాలి**
గర్బిణులకు అంగన్ వాడి సిబ్బంది,ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని వారు ఎప్పటికప్పుడు వారికి తగిన సూచనలు సలహాలు అందించాలని కలెక్టర్ కోరారు.డెలివరి అయిన తల్లులను పర్యవేక్షిస్తూ ఉండాలని వారి బాగోగులు తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రం నుండి అందాల్సిన గుడ్లు బాలామృతంపై ఆయన ఆరా తీశారు.ఆరోగ్యం పట్ల గర్బిణులు,బాలింతలు తగిన శ్రద్ద తీసుకోవాలని వైద్యాదికారుల సూచన మేరకు నడుచుకోవాలని అన్నారు.

**ఉపాధ్యాయులు పిల్లల పట్ల భాధ్యతాయుతంగా ఉండాలి**
ఉపాద్యాయులు పిల్లలకు చదువుతో పాటు ప్రతి విషయంలోనూ అవగాహన ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఉపాద్యాయులకు సూచించారు.పిల్లలను ప్రేమతో పలకరిస్తూ వారికి అర్థమయ్యే రీతిలో విద్యాభోదన సాగించాలని వారిని ఉన్నత పౌరులుగా తయారయ్యేలా ఉపాద్యాయులు భాద్యత వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాధిక సోలింగం, ఎంపిడిఒ నాగవేణి,ఎంపిఒ కరీం,ఎపిఒ వెంకటేష్,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్,గ్రామాదికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక రథశాలను కాపాడుకుందాం...

**- మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి**
**- జానంపేట రథశాలను పరిశీలించిన బిజెపి నాయకులు**



రథశాల వద్ద మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త) :** వందల ఏళ్ల చరిత్ర కలిగిన జానంపేట రథశాలను అభివృద్ధి పేరుతో అధికార బీఆర్ఎస్ పార్టీ తొలగించాలని చూడటం హేయమైన చర్య అని, పవిత్రమైన రథశాలను కాపాడుకుందామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ పట్టణంలోని జానంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న పూరతన రథశాలను మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక హిందూ దేవాలయాలను, సంస్కృతి సంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తుందని, దీనిని భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సర్కారు దేవాలయాలను కూల్చే పని పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. ఫరూఖ్‌నగర్‌లోని ఈ రథశాలకు ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని, పాతజాతీయ రహదారి విస్తరణ పనుల్లో ఈ రథశాలను తొలగించాలని చూడటం భావ్యం కాదని ఆయన అన్నారు. రథశాలకు మరో వైపు స్థలం ఉన్నప్పటికీ దానిని తొలగించాలన్న ఆలోచన ఎందుకు వచ్చిందని ఆయన అధికారులను ప్రశ్నించారు. రథశాలను కాపాడుకోవడానికి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎన్ని పోరాటలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. అనంతరం రథశాల విషయమైన ఆర్ అండ్ బి అధికారులతో ఫోన్లో మాట్లాడి రథశాలను ఎట్టి పరిస్థితుల్లో తొలగించకూడదని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు అందెబాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, చెట్ల వెంకటేష్, ఆకుల ప్రదీప్, రుషికేశ్, ప్యాట వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం 59జిఓను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
ప్రభుత్వ నిబంధనల ప్రకారం 59జిఓను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ఆదేశించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ప్రభుత్వ ఉత్వర్వు ప్రకారం 59జిఓకు సంబంధించి ఎన్ని పూర్తి జరిగినట్లు, వివరాలను అడిగి తెలుసుకుని ఈ విషయంలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు సమన్వయంతో వేగవంతంగ చేసి పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉంచకుండ అర్హులను గుర్తించాలని సూచించారు. గుర్తించిన వారికి క్రమబద్ధీకరణ కోసం మూడు విడతలుగ డబ్బులు చెల్లించుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఒకే సారి మొత్తం చెల్లిస్తే 5శాతం డిస్కౌంటు ఇస్తుందన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల ప్రగతిపై ఇళ్ల పట్టాలు అందించిన వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ముగింపు దశలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను మార్చి నెలాఖరు వరకు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, ఆయా మండలాల తహసీల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

**..జిల్లా వ్యాప్తంగా మన ఊరు-మన బడి పనులు త్వరలో పూర్తి చేయాలి : కలెక్టర్**
..జిల్లా వ్యాప్తంగ మన ఊరు-మన బడి పనులు వెంటనే పూర్తి చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని చేపట్టిందని, పనులు యుద్ధ ప్రాతిపదికంగ చేపట్టి మార్చి నాటికి పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. మొదటి విడత కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకరావాలన్నారు. ఇప్పటికే ఆలస్యం అయిందని త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 176పాఠశాలలను తీసుకోవటం జరిగిందన్నారు. మండలాల వారీగ సమీక్షించగ పూర్తి చేయటంలో నిర్లక్ష్యం కొనసాగుతుందని, అసహనం వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న వాటిని పూర్తి చేయాలన్నారు.క్షేత్రస్థాయిలో అధికారులు పర్య టించి పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, డిఇఓ విజయకుమారి, పిఆర్ ఇఇ రాంమోహన్‌రావు, ఆర్అండ్‌బి ఇఇ శ్రీనివాస్‌మూర్తి, డిఇలు,ఎఇలు, సంబ:దిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్‌గా రాములు

**-దీర్ఘకాల సెలవుపై మేడ్చల్ మున్సిపల్ కమిషనర్**
**-రాజకీయ ఒత్తిడితోనే వెళ్లినట్లు సమాచారం**

**మేడ్చల్, ఫిబ్రవరి 25. ప్రభాతవార్త ః**
మేడ్చల్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్‌గా రాములు బాధ్యతలు చేపట్టారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రాములు శుక్రవారం మేడ్చల్‌కు అదనపు బాధ్యతలు తీసుకున్నారు. కాగా మేడ్చల్ కమిషనర్‌గా ఇప్పటి వరకు కొనసాగిన మహమ్మద్ షఫీఉల్లా 15 రోజుల దీర్ఘ కాలిక సెలవుపై వెళ్లడంతో రాములు ఇంచార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. కాగా సెలవుల్లో వెళ్లిన షఫీఉల్లా ఇటీవల కాలంలో మున్సిపల్ చైర్మన్‌కు వత్తాసు పలుకుతూ కౌన్సిలర్లకు ఎలాంటి విలువ ఇవ్వకుండా ఒంటెద్దు పోకడలను అవలంభిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. కాగా ఈ విషయంపై పలుమార్లు మంత్రికి కౌన్సిలర్లు ఫిర్యాదు కూడ చేశారు. కౌన్సిలర్ల ఫిర్యాదుతో విసుగు చెందిన మంత్రి కమిషనర్ షఫీఉల్లాను కొద్ది రోజులు సెలవుపై వెళ్లాలని ఆదేశించినట్లు సమాచారం. కాని సెలవుపై వెళ్లిన షఫీఉల్లాను అక్కడి నుంచి అక్కడనే బదీలి చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. గత కొంతకాలంగా మేడ్చల్ మున్సిపాలిటిలో చైర్మన్, కౌన్సిలర్లు మద్య కోల్డ్‌వార్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ రాజకీయ చదరంగంలో కమిషనర్ బలైనట్లు కొంతమంది బహిరంగంగానే చర్చించుకోవడం గమనార్హం.

# కన్నుల పండుగగా నల్సార్ స్నాతకోత్సవ వేడుకలు

**-పాల్గొన్న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై.చంద్రచూడ్**
**-న్యాయమూర్తులకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి,పలువురికి ఘనస్వాగతం**
**-నల్సార్ విద్యార్థులకు అభినందనల వెల్లువ**



నల్సార్‌లో న్యాయవిద్యలో ఉత్తమ విద్యార్థులుగ రాణించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్స్ అందుకున్న విద్యార్థిని తన్వి ఆప్టే, పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. శనివారం శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీకి విచ్చేసి భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై.చంద్రచూడ్‌కు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సుబ్రహ్మణ్యం, నర్సింహాలకు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, చాన్సలర్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లకు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు ఖాద్రీ, పివి రెడ్డి, బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ మనన్ కుమార్ మిశ్రాలకు ఘనంగ స్వాగతం లభించింది. నల్సార్ వైస్‌చాన్సలర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు, రిజిస్ట్రార్ విద్యులతారెడ్డిలు వారికి ఘనంగ స్వాగతం పలికారు. నల్సార్ ప్రాంగణంలో నూతనంగ నిర్మించిన హెల్త్ సెంటర్ భవనాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ప్రారంభించారు. ఆ తరువాత నల్సార్ స్నాతకోత్సవ కార్యక్రమంను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ప్రారంభించారు. ముందుగా నల్సార్‌లో న్యాయవిద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్ డిగ్రీ,పిజి పట్టా సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. ఆ తరువాత ఉత్తమ ప్రతిభను చాటిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌ను అందజేశారు. 258మంది విద్యార్థులకు పట్టా సర్టిఫికెట్స్‌ను, 58మందికి గోల్డ్ మెడల్స్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అందజేశారు. నల్సార్‌లో న్యాయవిద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులను, గోల్డ్‌మెడల్స్ సాధించిన వారిని వారు అభినందించారు. నల్సార్ స్నాతకోత్సవంలో పలువురు న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులు, ప్రముఖులు, నల్సార్ మాజీ వైస్‌చాన్సలర్ రణభీర్‌సింగ్, నల్సార్ అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**-పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్**



ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:**
ఆమనగల్లు ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో అన్ని పనులను పూర్తి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సూచించారు. నిర్మాణ పనులలో అలసత్వం ప్రదర్శించకుండా పనులు మరింత వేగవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని మాడ్గుల రోడ్డు వైపు గల ప్రభుత్వ స్థలంలో 2.50 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల సొంత భవనాన్ని నిర్మిస్తున్న విషయం పాఠకులకు విధితమే. ఈమేరకు శనివారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆమనగల్లులో పర్యటించి స్థానిక జడ్పీటీసీ అనురాధపత్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, మున్సిపాలిటీ కౌన్సిలర్ కమటం రాధమ్మవెంకటయ్య, స్థానిక అధికార పార్టీ నేతలతో కలిసి కళాశాల పనులను పరిశీలించారు. అనంతరం పూర్తి చేసుకున్న, జరుగుతున్న పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు ఆయన పనులను మరింత వేగంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు సరితపంతునాయక్, సోనశ్రీనునాయక్, చుక్క నిరంజన్‌గౌడ్, సయ్యద్ ఖలీల్, టి.రామకృష్ణ, విఠాయిపల్లి రమేశ్, జంతుక కిరణ్, తోట కృష్ణయాదవ్, కాలె విక్రమ్, మల్లేశ్‌నాయక్, రంజిత్, రాములు, పురుషోత్తం, శేఖర్, సభావట్ శ్రీను తదితరులు ఉన్నారు.

## వేణుగోపాలుడి కళ్యాణం కమనీయం

**హాజరైన ప్రజాప్రతినిధులు**

**కడ్తాల్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం 4వ రోజు శ్రీ రుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామి వారి కళ్యాణం ఆలయ ప్రధాన అర్చకుల చేతుల మీదుగా వేద మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా సాగింది. స్వామివారి కళ్యాణం చూసేందుకు చరికొండ గ్రామ ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు. స్వామివారి కళ్యాణానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చక్రవర్తి శ్రీనివాసచార్యులు, వేణుచార్యులు, రామాచార్యులు, కృష్ణమాచార్యులు, తిరుమల కిరణ్‌చార్యులు, టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి బాదేపల్లి రాజుగౌడ్, గ్రామ సర్పంచ్ లాలికోట భారతమ్మ నర్సింహ గౌడ్, ఎంపిటిసి అద్దాల రాములుగౌడ్, కందికంటి బాలకృష్ణగౌడ్, భీష్మాచారి, ఈశ్వర్ యాదవ్, మహెందర్‌గౌడ్, బల్వంత్‌రెడ్డి, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



కళ్యాణానికి హాజరైన భక్తులు

## బృహత్ పల్లె ప్రకృతి వనం మొక్కలు కాలిపోలేదు

**ఎంపిడీఓ లక్ష్మినారాయణ**



ఎన్కెపల్లి గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనంను మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ లక్ష్మినారాయణ

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త;**
కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో చేపట్టిన బృహత్ పల్లె ప్రకృతి వనం నందు మొక్కలు కాలిపోలేదని ఎంపీడీఓ లక్ష్మినారాయణ అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో అయన పర్యాటించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.బృహత్ పల్లె ప్రకృతి వనం పరిసరాల్లో అంటుకున్న మంటలు వల్ల దాదాపు 50. ఎకరాలలో మంటలు వ్యాపించి పక్కనున్న బీడు భూముల నుంచి పల్లె ప్రకృతి వనంలోకి రాత్రికి రాత్రి మంటలు వ్యాపించాయని ఈ వేడికి పల్లె ప్రకృతి వనంలోకి కోన్ని మొక్కల ఆకులు వాడిపోయి వాటి కాండం మాత్రం పచ్చగానే ఉన్నాయన్నారు. ప్రస్తుతం వాటికి గ్రామ పంచాయతీ ట్యాంకర్ మరొక ట్యాంకర్ పెట్టి నీరు పోయించడం జరుగుతుందన్నారు.దీని అంచనా వ్యయం రూ.44 లక్షల 65 వేల 98 రూపాయాలు కానీ ఇందులో ఖర్చు అయినది మాత్రం రికార్డు ప్రకారం రూ.6 లక్షల 77.వేల 421 రూపాయాలు మాత్రమే అన్నారు. ఇందులో సర్వైవల్ అయిన మొక్కలు 12341, ఇందులో పాక్షికంగా దెబ్బతిన్న మొక్కలు 1890 వీటికి కాండాలు కుడా పచ్చిగానే ఉన్నాయన్నారు. వాటికి గత మూడు రోజుల నుంచి నేటికి అందిస్తూ సంరక్షించడం జరుగుతుందని మొక్కలు ఎలాంటి నష్టం వాటిల్లలేదని వారు పేర్కోన్నారు.

## మేకగూడలో వీధి కుక్కల స్వైర విహారం

**-నాలుగు మేకలు మృత్యువాత -సుమారు 20వేలపైగా ఆస్థి నష్టం**

**నందిగామ పిబ్రవరి25,ప్రభాతవార్త :**
నందిగామ మండలం మేకగూడలో కుక్కల బెడదతో మేకల కాపరుల,రైతులు, గ్రామస్థులు లబోధిబోమంటున్నారు.గ్రామానికి చెందిన పులిమామిడి మల్లయ్య (అంగవికలాంగుడు) మేకలను పోషణ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. యధావిధిగా శుక్రవారం మేకలను మేపి గ్రామంలో ఉన్న దొడ్డిలో కాట్టి ఇంట్లో నిద్రించాడు.అర్ధరాత్రి సమయంలో కుక్కలు దోడ్డి ఫెన్సింగ్ గోడను దూకి రెండు మేకపిల్లలతో పాటు రెండు మేకలను మేడ కొరికి చంపాయి.వీటి విలువ సుమారు రూ.20 వేల పైగా ఉంటుందని బాధితుడు మల్లయ్య కుమారుడు శివ విచారం వెలిబుచ్చారు.కుక్కల దాడిలో మేకలు అరవడంతో చుట్టు పక్కల వారి లేచి చూడగా కుక్కలు గోడ దూకి వెళ్లినట్లు చెప్పారు.కుటుంబ జీవనాధారమైన మేకలు మృత్యువాత పడడంతో బాధితుడు మల్లయ్య దిక్కుంతోచని స్థితిలో పడ్డాడు.అంగవికలాంగుడైన మల్లయ్యను ప్రభుత్వ అధికారులు మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందజేయాలని మొరపెట్టుకుంటున్నారు.గత కొన్ని మాసాల క్రితం గ్రామానికి చెందిన రైతు దోడ్లో రెండు లేగదూడలను వీధికుక్కలు పోట్టన పెట్టుకున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు.గ్రామ శివారులో కోళ్ల ఫారాలు ఉండడంతో చనిపోయిన కోళ్లను తింటూన్నాయని వాటికి మాంసం దోరకకపోవడంతో మూగజీవాలను టార్గెట్ చేసుకని దోడ్ల మీద పడి రెచ్చిపోతున్నాయని విచారం వెలిబుచ్చారు. గుంపులు ,గుంపులుగా సంచరించే ఈ గ్రామ సింహాలు ఎప్పుడు ఎం చేస్తాయే తెలియని అయోమయస్థితి నెలకొందన్నారు.ఇప్పటికైన సంబంధిత శాఖ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



కుక్కల బారిన పడి మృత్యువాత పడ్డ మేకలు,ఆర్థిక సహాయం అర్థిస్తున్న బాధితులు మల్లయ్య

## ఘనంగా లక్ష్మీనారసింహ స్వామి కళ్యాణం



పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



స్వామీ వారి జల్దీ కార్యక్రమం

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి25, ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామం కాకరవాణి ప్రాజెక్టు రోడ్డులో తన వ్యవసాయ పొలంలో ఘనంగా 7వ సంవత్సరం లక్ష్మినారసింహ స్వామీ కళ్యాణంను జ్యోషి సత్యనారాయణ పంతులు అధ్వర్యంలో నిర్వహకులు పుట్క అనంతయ్య దంపతులు ఘనంగా నిర్వహించారు. ఉదయం జల్దీ కార్యక్రమం నిర్వహించిన అనంతరం గణపతి పూజ కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మినారసింహ స్వామీకి పంచామృతంతో అభిషేకం అనంతరం స్వామీ, అమ్మవారికి నూతన వస్త్రలంకారణ, ఘనంగా కళ్యాణం చేయడం జరిగింది. అనంతరం నవగ్రహ పూజ, హోమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, భక్తులు పాల్గోన్నారు.

## దోమ ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలి : రామన్న మాదిగ

**దోమ. పిబ్రవరి 25 ప్రభాతవార్త :**
దోమ మండలములో ప్రజలకు రక్షణగా ఉండవలసిన అదికారి ప్రజలను భయపెట్టి చట్టానికి వ్యతిరేఖంగా వ్యవహరిస్తున్నారని ఆర్‌పిఐ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామన్నమాదిగ అన్నారు. దోమ ఎస్ఐ విశ్వజన్ మండలములో భూకబ్జా చేస్తున్న వారికి అండగా ఉంటు సామాన్య ప్రజలకు న్యాయం చేయడం లేదనిఅన్నారు. ఉన్నత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై దోమ ఎస్ఐ విశ్వజన్‌ను వివరణ కోరగా తాను ఉద్యోగం పొందిన తరువాత ఇప్పటి వరకు 300 వందల మంది పోలిస్టేషన్‌కు వచ్చిదరఖాస్తు చేశారని ఒక్క వ్యక్తిని కూడ ఇబ్బంది పెట్టలేదని అన్నారు. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టినట్లు డబ్బులు తీసుకున్నట్లు రుజువు చేస్తే దోమ మండలము నుండి వెళ్ళిపోతానని అన్నారు. దిర్సంపల్లి గ్రామములోని భూమి విషయంలో రామన్న అల్లర్లు చేయడంతో గతంలో ఆయనను రిమాండ్ చేయడం జరిగిందని, అట్టి విషయం మనసులో పెట్టుకొని కావాలనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మండలములో ప్రజలందరికి రక్షణ కల్పించి అందరికి న్యాయంజరుగుతుందని తెలిపారు.

## లక్ష్మాపూర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం



లక్ష్మాపూర్‌లో ఉచిత ఆరోగ్యశిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, పాల్గొన్న ఎంపిటిసి పి.నాగరాజు, తదితరులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
లక్ష్మాపూర్ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం శనివారం జరిగింది. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో క్యాతం మధు కృష్ణ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ సైనిక్‌పూరి, తులసి హాస్పిటల్ ఇసిఐఎల్ వారి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని లక్ష్మాపూర్ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు ప్రారంభించారు. గ్రామ ప్రజల కోసం ఆరోగ్యశిబిరంను నిర్వహించటం అభినందనీయమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవటం జరుగుతుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యంగ భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు సహకరించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీనివాస్‌కు, రవిప్రకాశ్‌కు, డాక్టర్ దమయంతికి మధుకృష్ణ దన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో తులసి హాస్పిటల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో వైద్యులు, సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పి.నాగరాజు, ఉపసర్పంచు వైద్యనాథ్, మండల రైతుబంధు అధ్యక్షులు కె.శ్యామల, వార్డుసభ్యులు ఎల్లగౌని బాలేశ్, దప్పు సురేశ్, వినిత ఎల్లం, నాయకులు బండి జగన్నాథం, ఎం.సత్యనారాయణ, గౌటె గోపాల్, సింగం నర్సింగ్‌రావు, నందగిరి ఉపేందర్‌రావు, వెంకటేశనాయక్, సాయి శ్రీనివాస్‌చారి, బండి రవీందర్, రోటరీ ప్రతినిధులు, తులసి హాస్పిటల్ వైద్య బృందం , ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫాంహౌజ్‌లో అసాంఘీక కార్యకలాపాలను గుట్టురట్టు చేసిన పోలీసులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**
ఉప్పరిపల్లి సమీపంలోని ఓ ఫామ్‌హౌజ్‌లో అసాంఘీక కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు సమాచారం అందుకున్న మేడ్చల్ ఎస్‌ఓటి పోలీసులు దాడులు నిర్వహించి ఎనిమిది మందిని అదుపులోకి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పోలీసుల కథనం ప్రకారం ఉప్పరిపల్లిలోని ఆక్సిజన్ ఫాంహౌస్‌ను భద్రాచలంకు చెందిన ఫర్టిలైజర్ షాప్ యజమాని రామారావు బుక్‌చేసుకున్నారు. భద్రాది కొత్తగూడెం జిల్లాకు చెందిన మరో ముగ్గురు ఫర్టిలైజర్ వ్యాపారులతో కలిసి ఫాంహౌజ్‌కు వచ్చిన రామారావు అనే అతను నగరంకు చెందిన ముగ్గురు యువతులను ఫాంహౌజ్‌కు తీసుకవచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఈ విషయం తెలుసుకున్న మేడ్చల్ ఎస్‌ఓటి పోలీసులు పసిగట్టి ఫామ్ హౌజ్‌పై దాడులు నిర్వహించారు. రామారావుతో పాటు వ్యాపారులు రాము, నరేశ్, అనిల్‌కుమార్‌లను, వాచ్‌మెన్ కృష్ణపాండేలను అదుపులోకి తీసుకుని, ముగ్గురు యువతులకు విముక్తి కల్పించారు. వారి నుంచి 40,940నగదు రూపాయలతో పాటు 9సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఎస్‌ఓటి పోలీసులు శామీర్‌పేట పోలీసులకు కేసును అప్పగించటంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఏయూలో ఘనంగా యూత్ కల్చర్ ఉత్సవం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో 14వ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏయూలో ఉత్సాహంగా జరిగిన సాంస్కృతిక, ఇంటరాక్టివ్ వేడుకల్లో ఐదు రాష్ట్రాల నుంచి 220 మంది గిరిజన యువతీ, యువకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ తెలంగాణ డైరెక్టర్ ఎఆర్.విజయరావు, ఏయూ ఉపకులపతి ఎస్.రామచంద్రంలు ముఖ్యఅతిధిగా హాజరై ఉత్సవాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. యువత జాతీయ భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాన్ని దోహదపడుతాయని వారు పేర్కొన్నారు. చత్తీస్‌ఘర్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒడిశా, బీహార్ రాష్ట్రాలకు చెందిన గిరిజన యువతీ, యువకులు పాల్గొని వారి సంస్కృతి, వేషధారణను వివిధ నాటక, నృత్యరూపంలో ప్రదర్శించారు. ఏయూ ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు తెలంగాణ సంస్కృతిని చాటేలా నృత్య ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా గిరిజన ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశ, అకాడమిక్ సమన్వయకర్త మహిపతి శ్రీనివాస్ రావు, జిల్లా యువజనశాఖ అధికారులు కుష్బుగుప్తా, ఐసయ్య, ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రామ్ అధికారులు పి.నవీన్, జి.కిరణ్‌కుమార్, ఎస్‌కె.నాయబ్‌రసూల్, మధుకర్‌పటేల్, వాలీంటర్లు అభిషేక్, అఖిల, విఘ్నేష్, సింధు, భరత్ పాల్గొన్నారు.



ఆంజనేయ స్వామి దేవాలయానికి విరాళం అందజేస్తున్న మహేష్‌గుప్త

## ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి విరాళం

**శివ్వంపేట, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలం చిన్న చింతకుంట గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి గాను జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త 40 వేల రూపాయలను విరాళంగా శనివారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేశారు. చిన్న చింతకుంట దేవాలయం నిర్వహణ కమిటీ సభ్యులు మహేష్‌గుప్తను మర్యాదపూర్వకంగా కలిసి దేవాలయం నిర్మాణం విషయం తెలుపగానే స్పందించిన మహేష్‌గుప్త తనవంతుగా ఈ విరాళాన్ని ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌గుప్త మాట్లాడుతూ దేవుళ్ల కృపకు పాత్రులు కావాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని అందజేసినట్లు విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. అదేవిధంగా శివ్వంపేటకు చెందిన బొద్దుల యాదగిరి అనారోగ్యంతో బాధ పడుతున్నందున అతని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి పి. శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి రాజీపేట పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పంబాల సంతోష్, పోచాగౌడ్, కమలయ్యగారి లక్ష్మీనారాయణ, ఇసుగారి శ్రీనివాస్, నాయకులు ముద్దగళ్ల రాజు, ఖదీర్, షేక్ అలీ, అశోక్, గౌరీశంకర్, దావూద్ ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**శివ్వంపేట, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
నేటి ప్రస్తుత సమాజంలో తనకంటూ దేవుళ్ళ కల్పిస్తున్న దీవెనలతో సంపా దించుకున్న అధిక మొత్తం భాగం సంపాదనను ప్రజల కోసం సేవలకు, దేవాల యాల నిర్మాణాలకు, ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం ముందుకు వస్తు న్న శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తను మండల ప్రజానీకం సరిలేరు నీకెవ్వరూ అంటూ ప్రశంసిస్తున్నారు. వయస్సులో చిన్నవాడైనా భక్తిభావంతో దేవుళ్ల దీవెనలతో మొదలైన సేవా కార్యక్రమాలతో పాటు ఏగ్రామంలో ఎవరు చనిపోయినా, ఆపదలో ఉన్న వ్యక్తులు ఎవరైనా తక్షణమే స్పందించి అప్పటికప్పుడే చాలా సంవత్సరాల నుండి ఆదుకుంటూ వస్తున్నారు. రాష్ట్రంలోని ప్రముఖులు, మంత్రులతో పాటు మహేష్‌గుప్త అంటే భక్తిభావం, దయాసంకల్పం గల వ్యక్తి అని అంటున్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోని లేనివిధంగా భూదాతగా నిలిచి అత్యంత శక్తిపీఠంగా పిలవబడే బగళాముఖి దేవాలయం నిర్మించి అనేక రాష్ట్రాల పీఠాధిపతులు, మంత్రులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర మహేష్‌గుప్త మంచి పేరు ప్రఖ్యాతలు పొందిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలోని ఏ గ్రామంలో చూసినా ప్రతి రోజు ఆయన ప్రజలను ఆదుకునే కార్యక్రమాలే కనిపిస్తుం టాయి. రాజకీయంగా కూడా జిల్లా స్థాయిలో మంచి సంబంధాలు ఉన్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి. పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు ఆదుకోవడం మహేష్‌గుప్త ప్రత్యేకత అనే చెప్పవచ్చు. మండలంలోని ప్రజాప్రతినిధులతో మహేష్‌గుప్త సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకుంటున్నట్లు తెలుస్తుంది. మహేష్‌గుప్త ఏగ్రామానికి వస్తున్నట్లు సమాచారం తెలిసినా అభిమానులు, ప్రజలు ఎదురుచూస్తున్నారంటే ఆయనకున్న పేరు చెప్పనక్కర్లేదనే చెప్పవచ్చు.

## శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



పుస్తె మెట్టెలు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, చింతల వెంకట్రామిరెడ్డి

**శివ్వంపేట, ఫిబ్రవరి25 ప్రభాతవార్త:**
శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం జరిగిన శుభ కార్యక్రమాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పాల్గొని ఆశీర్వదించడంతో పాటు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన వీరబోయిన రాజయ్య మనుమరావు భూమిక, చెల్లి రమేష్‌ల వివాహానికి హాజరైన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యం లో పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి తన స్వంత నిధులతో పుస్తె మెట్టెలను బహుకరించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పైడి శ్రీధర్‌గుప్తలతో కలిసి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైదరాబాద్ నగరం లోని బంజారా భవనాన్ని సందర్శించి సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల సంక్షేమం కోసం 22 కోట్ల వ్యయంతో బంజారా భవనాన్ని నిర్మించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, చెల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## మర్కుక్‌లో పర్యటించిన జిల్లా విద్యాధికారి



మర్కుక్ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న డిఈఓ

**మర్కుక్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి శనివారం మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో మన ఊరు మన బడి కార్యక్రమంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మర్కుక్ 10వ తరగతి విద్యార్థుల యొక్క విద్యాబోధన, టైమ్ టేబుల్‌ను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులు 10/10 సాధించేవిధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్మిస్తున్న కిచెన్‌షెడ్, డైనింగ్‌హాల్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, రమణారావు, విద్యాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింత ప్రభాకర్ ఆరోగ్యం మెరుగుపడాలని చర్చిలో ప్రార్థనలు

**సదాశివపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఆరోగ్యం మెరుగుపడాలని పిఎస్ఎంఎల్ కాలనీ చర్చిలో బిఆర్ఎస్ నాయకులు క్రరీ రవి అధ్వర్యంలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమాలనికి పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్, పట్టణ పార్టీ అధ్యక్షులు చీలమల్లన్న, కౌన్సిలర్లు, చౌదరి ప్రకాష్, సత్యంగౌడ్, కో ఆప్షన్ సభ్యులు కలీంపటేల్‌లు మాట్లాడుతూ అభివృద్ధి సేవకుడు చింత ప్రభాకర్ అనారోగ్యం నుండి కోల్కొని మళ్ళీ రాజకీయ ప్రస్థానంలో తనదైన శైలిలో ప్రజలను పార్టీ శ్రేణుల మధ్య తిరుగుతూ మరోన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆ యేసుప్రభును ప్రార్థిస్తున్నామ న్నారు. చర్చి ఫాదర్ జాన్ భాస్కర్ ఉన్నారు.




చర్చిలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఫాదర్ జాన్‌భాస్కర్



బొరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న సర్వేశ్వరస్వామి దృశ్యం

## నల్లపోచమ్మను దర్శించుకున్న సర్వేశ్వర స్వామి

**మనూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామాల్లో కొలువై ఉన్న నల్ల పోచమ్మ తల్లిని శనివారం సర్వేశ్వరస్వామి దర్శించుకున్నారు. వట్‌పల్లి మండలం దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి సర్వేశ్వర స్వామి ఆలయానికి చేరుకోగా ఆలయ మర్యాదలతో స్వామిని ఆహ్వానించగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి సర్వేశ్వరస్వామి మాట్లాడుతూ యువకులు చెడమార్గంలో పయనించకుండా ఆధ్యాత్మికవ వైపు మళ్లి నిత్యంకొంత సమయాన్ని ఆధ్యాత్మికతకు కేటాయించాలన్నారు. ఆరోగ్యం కోసం నిత్యం ఉదయం వాకింగ్ చేయాలని, మనసు ప్రశాంతతకు యోగా చేయాలని సూచించారు. మంచిగా ఆలోచిస్తే శుభాలు కల్గుతాయన్నారు. భక్తి మార్గంతోనే మానవుడికి ముక్తి కల్గుతుందన్నారు. సదా భగవన్ నామస్మరణతో ఉండాలన్నారు. కార్యక్రమంలో నాగయ్య స్వామి, శ్రీకాంత్‌స్వామి, గ్రామస్థులు ఉన్నారు.

## బిడెకన్నె పాఠశాలలో స్వపరిపాలన

**ఝరాసంగం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండలంలోని బిడెకన్నె గ్రామంలోని పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. చూడముచ్చటైన వస్త్రాలు ధరించి పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరనం కానవచ్చింది. తోటి విద్యార్థులకు ఒక రోజుగా ఉపాధ్యాయులుగా మారిన ఉపాధ్యాయులు పాఠాలు భోదించారు. ప్రధానోపాధ్యాయులుగా వినయ్‌కుమార్, యంఇఓగా తరుణ్, ఉపాధ్యా యులుగా సరిత, ప్రణయ, శిరీష, చేస్సిక, బ్రహరాంభిక, సౌమ్య, వంశీ, మధులత, సుశాంత్ విధులు నిర్వహించారు. ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలను నడిపించిన ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత, ఉపాధ్యాయులు యాదుల్లా, జ్యోతిలక్ష్మి, సుజాత, రాజేశ్వరిలను అభినందించారు. ఉత్తమంగా విధులు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

## రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం తధ్యం

**-మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్‌రెడ్డి**



బిజెపి భరోసా కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రానున్న శాసన సభ ఎన్నికల్లో భారతీ జనతా పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత మహారెడ్డి విజయపాల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో శనివారం ప్రజా గోస, బీజేపి భరోసా యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోది ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ మారుతిరెడ్డి, నాయకులు నిజానంద్‌రెడ్డి, పుండ్లిక్; మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఈ నెల 26వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ, భూమి పూజా కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని గొల్లకుర్మ సంఘం నాయకులు సూచించారు. శనివారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. దొడ్డి కొమరయ్య సమాజానికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గొల్ల నర్సింలు, పెద్ద గొల్ల జగన్నాథ్, దత్తు, పెద్ద గొల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

**జహీరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు జువైనైల్ జస్టిస్ యాకన్ట, ఫోక్సో చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి సూరి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైందని, క్రమ శిక్షణతో ఈ దశను దాటితే భవిష్యత్తు బంగారు మయం కావడం ఖాయమన్నారు. మంచి చెడులపై, విద్యపై, పెద్దల పట్ల గౌరవంగా మసులుకోవడం చేయాలన్నారు. బాలికలపట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే 1098లేదా 100కు కాల్ చేసి, సహాయం అందుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. న్యాయ సహాయం కోసం మండల లీగల్ సర్వీసెస్‌ను సంప్రదించవచ్చన్నారు. కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దత్తాత్రేయరెడ్డి, ఏపిపి సాలోమన్, న్యాయవాదులు మాణెన్న, రఘనందర్‌రెడ్డి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారా మెడికల్ వలంటీర్లు, ఎస్ఐ అంబాజి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణే లక్ష్యం : డీఆర్డీవో

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకోని గ్రామాలలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని డీఆర్డీవో శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శని వారం మండల పరిధిలోని కోండాపూర్, సంగాయపల్లి, గవ్వలపల్లి, కోర్విపల్లి గ్రామాలలోని నర్సరీలను ఆయన పరిశీలించారు. ప్రదాన రహదారుల వెంట ఉన్న ఎండిన మొక్కలను తోలగించి, వాటి స్థానం లో నూతన మొక్కలను నాటి వాటికి ట్రీ గార్డులను ఏర్పాటు చేయా లని అధికారులను ఆదేశించారు. మొక్కలకు సమాన దూరాన్ని నిర్దేశిం చి నాటాలని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్, ఏపీవో వెంట సాయిగౌడ్, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని కామారం సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి తెలిపారు. శనివారం భాగ్యనగరంలో ఎమ్మెల్యే పద్మాదెవేందర్ రెడ్డిని ముదిరజ్ సంఘం నాయకులతో కలిసి ఆమెను ఘనంగా సత్క రించారు. గ్రామానికి 40 రెండు పడక గదుల ఇళ్లలు, 80లక్షల నిదు లతో వివిద సంఘాల సామావేశ మందిరాలు, మహిళా భవనం, మౌళి క వసతులు, సీసీ రహదారుల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే పద్మా దెవేందర్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతు బందు మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సోసైటీ చైర్మన్ అంజిరెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, పాలక వర్గం సభ్యులు పాల్గోన్నారు.

## వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి భూమి పూజ

**పుల్కల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్‌తో పాటు మండలంలోని కోదూర్ గ్రామాల్లో తాగునీటి సరఫరా కొరకు వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి శనివారం ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. పుల్కల్‌లో 90వేల లీటర్ల, కోదూర్‌లో 60వేల లీటర్ల నీటి సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌లను నిర్మించనున్నట్లు ఎంపి పి వివరించారు. కార్యక్రమాల్లో పుల్కల్, కోదూర్ గ్రామాల సర్పంచ్‌లు శ్రావణ్‌కుమార్, నరసింమారెడ్డి, పుల్కల్ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసచారి, బిఆర్ఎస్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.



నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** టిఎస్‌పిఈ జెఎసి ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ సర్కిల్ అఫీస్ ఎదుట జెఎసి చైర్మన్ వీరభద్రయ్య, కన్వీనర్ గంగాధర్‌ల అధ్వర్యంలో రెండో రోజు నల్ల బ్యాడ్జీలతో పెద్దయెత్తున్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులకు తక్షణమే పిఆర్‌సి ప్రకటించాలని. ఈపిఎఫ్ టూ జీపిఎఫ్‌తో పాటు అర్టిజన్ సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించే వరకు దశల వారిగా అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ఎస్. హుస్సేన్, పాండరి, బాలకిషన్, చంద్రారెడ్డి, రవిప్రసాద్, స్వామి దాస్, శ్రీధర్‌రెడ్డి, ఖాజకుతుబోద్దీన్, రమేష్ పాల్గొన్నారు.

## నేడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కణ

**హాజరు కానున్న మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యేలు, ఎంపిలు**

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
సంగారెడ్డిలో ఆదివారం దొడ్డి కోమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంగారెడ్డిజిల్లా కురుమ సంఘం జిల్లా ప్రధానకార్యాదర్శి దాసుగారి కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కలెక్టరేట్ సమీపంలో జరిగే కార్యాక్రమానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు, జిల్లాలోని శాసన సభ్యులు, ఎంపిలు, కురుమ సంఘం రాష్ట్రనాయకుల, జిల్లా నాయకులు ప్రముఖులు హాజ రవుతారని అన్నారు. జిల్లాలోని కురుమ సంఘం సభ్యులు, సోదరులు అధిక సంఖ్యలో హాజరై కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కురుమ సంఘం భవనం నిర్మాణానికి భూమీ పూజ ఉంటుందని అన్నారు.

## కంటి వైద్య శిబిరం విజయవంతం

**సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
జర్నలిస్టులకు సంగారెడ్డిలో శనివారం నిర్వహించిన కంటి వెలుగు ప్రత్యేక వైద్యశిభిరం విజయవంతం అయిందని జిల్లా కలెక్టర్ ఎ.శరత్ అన్నారు. సెయింట్ అందోని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిభిరంలో 199మంది పాల్గోన్నారని అన్నారు. ఇందులో 43మందికి రీడింగ్ గ్లాసులు, 32మందికి ప్రిస్కిప్షన్ గ్లాసులు ఆర్డర్ చేసినట్లు తెలిపారు. 16మందికి సర్జరీ కోసం సిఫారసు చేసినట్లు తెలిపారు. 108మందికి ఏలాంటి కంటి సమస్యలు లేనట్లు గుర్తించినట్లు ప్రకటనలో తెలిపారు.

## రేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

**మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సనీతారెడ్డి**

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్**



కార్యక్రమంలో పాల్గొన్న సునీతాలక్ష్మారెడ్డి, కూన శ్రీశైలంగౌడ్

**కౌడిపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** కౌడిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన శ్రీరేణుకా ఎ ల్లమ్మ ఆలయ అభివృ ద్ధిలో భాగంగా ఆలయం వద్ద భక్తులకు నిర్వహించే నిత్యాన్నదాన షెడ్డు నిర్మాణానికి రాష్ట్ర మహిళా కమిషన్‌చైర్ పర్సన్ సునీతారెడ్డి ఆర్థిక సాయం అందించి నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సైతం రేణుకా ఎల్లమ్మ ఆలయం అభివృద్ధికి పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చంద్రం కృష్ణగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, విశ్రాంతి ఉద్యోగి పుండరీకంగౌడ్ రమేష్ గౌడ్, మనోహర్ గౌడ్, భూమాగౌడ్, చిన్నగౌడ్ పాల్గొన్నారు.

## నేడు బడంపేట జారతకు మంత్రి హరీష్‌రావు రాక

**జహీరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలోని శ్రీ రాచన్నస్వామి, భ్రమరాంబిక మల్లికార్జు నస్వామి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 26వ తారీఖున రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు తన్నీరు హరీష్‌రావు అవుతున్నట్లు అధికార వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9గంటలకు బడంపేట జాతరలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## సిఐటీయును భారీ మెజార్టీతో గెలిపించాలి

**గజ్వేల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):**
రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమలో మార్చి 2న జరిగే కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికల్లో సిఐటీయును భారీ మెజార్టీతో గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు యూనియన్‌కు కేటాయించిన ఎన్నికల గుర్తు అయిన నక్షత్రం గుర్తును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్‌ల నాయకత్వంలో రాణే పరిశ్రమలో మంచి వేతన ఒప్పందం, మెడిక్లైమ్ పాలసీలు, అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. కార్మికుల సంక్షేమం సిఐటియుతోనే సాధ్యమని, సిఐటియును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బండ్ల స్వామి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.నర్సింలు, మల్లయ్య, శివయ్య పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటలతో లాభాలు

**మర్కుక్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):**
రైతులు ఆయిల్‌ఫామ్ పంటలను సాగు చేసుకుంటే పెట్టుబడి తక్కువ, ఆదాయం ఎక్కువగా ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామ రైతు సంజీవరెడ్డి సాగుచేసిన ఆయిల్‌ఫామ్ తోటను మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ నూనెగింజల కన్నా ఆయిల్ ఫామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటుందని, మొక్కలు నాటిన 4 సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంత దిగుబడి ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. ఆయిల్‌ఫామ్ సాగులో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్‌ఫామ్ సాగుకు డ్రిప్ 90 శాతం రాయితీ, మొక్కలను కూడా రాయితీపై ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఆయిల్‌ఫామ్ తోటలో అంతర పంటలు కూడా సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారి విజయ్, ఏఈఓ విష్ణువర్ధన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సేవలతో కుమారునికి ఘన నివాళి



ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిఐ జాల ఉపేందర్

**ఆమనగల్లు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణానికి చెందిన ఏలె నిరంజన్ తన కుమారుడి జ్ఞాపకార్థం శనివారం పలు సేవలను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టీలు పాత్రలను పంపిణి చేయడమే కాకుండా వందల మంది పేదల ఆకలి తీర్చడానికి అన్నదానం చేసి కుమారుడి జన్మదినం రోజు ఘనంగా నివాళులు అర్పించారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన ఏలె నిరంజన్ వేదశ్రీ దంపతుల కుమారుడు ఏలె మనోజ్ ఈమధ్య అకాల మరణం చెందాడు. శనివారం ఆయన పుట్టినరోజు పురస్కరించుకుని నిరంజన్దంపతులు పలు సేవా కార్యక్రమాలతో వారి కుమారుడికి నివాళులు అర్పించారు. ఈ మేరకు పట్టణంలోని కస్తూరిభాగాంధి పాఠశాలలో దాదాపు 250 మంది విద్యార్థులకు స్టీలు గిన్నెలు పంపిణీ చేపట్టగా ఆమనగల్లు సిఐ జాల ఉపేందర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఇటికాల రమణారెడ్డిలు ముఖ్య అతిథిగా విచ్చేసి ఏలె నిరంజన్ దంపతులతో కలిసి పాత్రల పంపిణిని ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్నం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా బస్టాండ్ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కుమారుడి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఏలె నిరంజన్వేదశ్రీ దంపతులను తల్లోజు ఆచారి, సిఐ జాల ఉపేందర్‌లు అభినందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధిలు మెండేటి చంద్రశేఖర్, బికుమాండ్ల నటరాజ్‌యాదయ్య, కర్నాటి కొండల్‌రెడ్డి, పాష, రాములు, జూలూరి రమేష్, బాలకృష్ణ, మధుసూధన్, తిరుపతిరెడ్డి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కోట్ల వెంకటేశ్, పాత్రికేయులు శేఖర్, యూనుస్, అజీమ్, కలీమ్, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధి అఫీజ్, కౌన్సిలర్లు చెక్కాల లక్ష్మణ్, సుందూరి చంద్రశేఖర్, చింతలపల్లి యాదయ్య, పెద్దయ్యయాదవ్, కొమురయ్య, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యచికిత్సకు ఆర్థిక సహాయం

**ఆమనగల్లు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:**

ఆమనగల్లు పట్టణంలోని నవచైతన్య కాలనీకి చెందిన కామల్ల శేఖర్ కవిత అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానిక అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ ఆర్థిక సహాయం అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం వారికి ఐదువేలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. శనివారం ఒగ్గు మహేశ్ అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులతో కలిసి శేఖర్ కుటుంబసభ్యులను కలుసుకుని పరామర్శించి మనోధైర్యం నింపారు. ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని కోరారు. కార్యక్రమంలో సంపంగి శ్రీను, లండం చిన్న జంగయ్య, ఒగ్గు జంగయ్య, నరేష్, పులికంటి మహేశ్, జంతుక రాజు, గద్దె రాఘవేందర్, పులికంటి రాజేశ్, దుంకి శివ తదితరులు ఉన్నారు.

## హన్మంత్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం



హన్మంత్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జడ్పిటీసీ అనురాధపత్యానాయక్

**ఆమనగల్లు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:**

దివంగత ఎస్ఐ హన్మంత్‌రెడ్డి పోలీస్‌శాఖకు చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజల కోసం ఆయన తన ప్రాణాలనే పణంగా పెట్టారని ఆమనగల్లు జడ్పిటీసీ అనురాధపత్యనాయక్ అన్నారు. అమరుల త్యాగాలు వృధాకానియరాదని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. శనివారం దివంగత ఎస్ఐ హన్మంత్‌రెడ్డి వర్ధంతి పురస్కరించుకుని జడ్పిటీసీ అనురాధపత్యానాయక్ ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న హన్మంత్‌రెడ్డి విగ్రహానికి హన్మంత్‌రెడ్డి కుటుంబసభ్యులు కాసం రాంరెడ్డి, సాయిబాబా, ప్రణయ్‌కుమార్, జ్యోతి, లక్ష్మి, సంజన, మహన్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో హన్మంత్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడి నివాళులు అర్పించారు. అంతకు ముందు సిఐ జాల ఉపేందర్, ఎస్ఐ సుందరయ్యల నేతృత్వంలో పోలీస్‌సిబ్బంది హన్మంత్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు సోనజయరాంనాయక్, తల్లోజు రామకృష్ణ, ఉప్పల రాములు, మల్లేశ్‌నాయక్, వడ్డెమోని శివకుమార్, పురుషోత్తం, మద్దూరి ఆనంద్, విజేందర్‌కుమార్, అఫ్రోజ్ ఉన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**తలకొండపల్లి ఫిబ్రవరి25, ప్రభాతవార్త :**

పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే శనివారం ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన నేర్పడం తోటి విద్యార్థులతోపాటు పలువురిని ఉత్సాహానికి గురిచేసింది. తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు అయినా సంఘటన శనివారం చోటు చేసుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా చందన, డిఈవోగా రక్షిత, డిప్యూటి డిఈఓగా శివప్రసాద్, ఎంఈఓగా వర్షితతో పాటు మరో 19మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన నేర్పారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా వ్యవహరించిన వారిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రమేష్ రెడ్డి, శోభారాణి, పాఠశాల కమిటీ సభ్యులు దరువుల శంకర్, తిరుమణి విష్ణుగౌడ్, విద్యార్థులు అక్షిత, లోహిత, నవ్య శ్రీ, శివానంద్, మేఘన, స్వాతి, తదితరులు ఉన్నారు.

**గట్టుఇప్పలపల్లి గ్రామంలో :** మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా ఎం.సంజయ్, మోక్షజ్ఞ, జిల్లా విద్యాధికారిగా కె.నిహారిక, మండల విద్యాధికారిగా బి.భార్గవి తదితర విద్యార్థులు వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, స్కూల్ మేనేజమెంట్ కమిటీ చైర్మన్ జే.ప్రేమలత, వైస్ చైర్మన్ ఏ.రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏ.సీనయ్య, ఉపాధ్యాయులు కవిత, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ తగాదాలో జోక్యం

### -కులం పేరుతో దూషించినట్టు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు
### -పోలీస్ ఉన్నతాధికారులకు మొర పెట్టుకున్న గిరిజనుల



పోలీస్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు

**కొత్తూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

గిరిజన కుటుంబాల మధ్య ఉన్న భూతగాదాలో జోక్యం చేసుకోవడమే కాకుండా తమను కులం పేరుతో దూషించాడని ఆరోపిస్తూ ఓ గిరిజన కుటుంబ బాధితులు కొత్తూర్ పోలీస్ స్టేషన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.... కొత్తూర్ మండలం మల్లాపూర్ తాండకు చెందిన ఆంగోత్ నరేష్ స్థానిక పోలీస్‌స్టేషన్‌తో పాటు శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అదేవిధంగా సైబరాబాద్ కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. మల్లాపూర్ గ్రామానికి చెందిన మామిడి కరుణాకర్‌రెడ్డిపై ఈ ఫిర్యాదు చేసినట్టు బాధితులు తెలిపారు. సర్వే నెం.18లో గల 20గుంటల భూమి విషయంలో తమ మేనత్త సిద్దాంపూర్ తండాకు చెందిన పాత్లవత్ బుజ్జికు రెండు లక్షల 40వేల రూపాయాలకు పొలం రికార్డ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ఇట్టి డబ్బులు చెల్లించి తిరిగి భూమి తీసుకునేందుకు గత రెండు మూడు నెలలుగా ప్రయత్నిస్తున్న బుజ్జి స్పందించలేదని తెలిపారు. తన తాత లచ్యానాయక్, తండ్రి మాన్యానాయక్, బాబాయ్ రవీందర్‌నాయక్ తదితరులు తన మేనత్తకు డబ్బులు బకాయి ఉన్నారన్నారు. అయితే తమ భూమి తమకు తిరిగి ఇవ్వకుండా నిర్లక్ష్యం జరుగుతుందని తమ కుటుంబ తగాదాలో మల్లాపూర్ గ్రామానికి చెందిన కరుణాకర్‌రెడ్డి జోక్యం చేసుకుని సదరు భూమిని తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని సదరు ఫిర్యాదులో పేర్కొన్నారు. అతను తమ భూవివాదాల్లో రావద్దని తమ కుటుంబ సమస్య అని చెప్పగా దానికి కరుణాకర్‌రెడ్డి ఒప్పుకోలేదన్నారు. భూమి కొనేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టడంతో కొంతమంది పెద్దలతో కరుణాకర్‌రెడ్డి వద్దకు వెళ్లగా అతను కులం పేరుతో దూషిస్తూ చంపుతానని బెదిరించారని పోలీసులకు, ఉన్నతాధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇంతకాలంగా తమ భూమిని తామే అనుభవిస్తున్నామని ఇప్పుడు తమ భూమిని అక్రమంగా ఇతరులకు విక్రయించేందుకు సిద్దపడ్డ వ్యక్తులపై అదేవిధంగా తమను కులం పేరుతో దూషించిన కరుణాకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు కరుణాకర్‌రెడ్డితో ప్రాణహానీ ఉందని పేర్కొంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు ద్వారా మొరపెట్టుకోవడం గమనార్హం.

## ఆశాలకు జియో అటెండెన్స్ యాప్ రద్దు చేయాలి

### -బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు బి.కృష్ణయ్య

**వికారాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

జిల్లా లోని మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న గ్రామీణ ఆరోగ్య (ఆశా)కార్య కర్తలకు జియో అటెండెన్స్ యాప్ ను రద్దు చేయాలని బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు బి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం జిల్లాలోని ఆశావర్కర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లకు పని గంటలు లేవని, వారు 24 గంటలు పని చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఏ సమయంలో ఎక్కడ విధుల్లో ఉంటారో తెలియదని, గ్రామాల్లో ఆరోగ్య సర్వేలు. చేయటం గర్భిణీ మహిళలకు ప్రసవాలు చేయించడం వంటి విధులు నిర్వర్తిస్తుంటారని గుర్తు చేశారు. ప్రసవాల సమయంలో ఏరియా ఆస్పత్రికి వెళ్ళడం, వాళ్ళు డెలివరీ అయ్యే వరకు తప్పకుండా అక్కడే ఉండడం వల్ల పీహెచ్‌సీకి , సబ్ సెంటర్ కు వచ్చి అటెండెన్స్ వెయ్యడం సాధ్యం కాదని అన్నారు. దీంతో జియో అటెండెన్స్ యాప్‌తో ఆశా వర్కర్‌లు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆశాలు పర్మినెంట్ ఉద్యోగులు కాదని, వీరికి ఫిక్స్‌డ్ జీతాలు లేవని, ఇన్సెంటివ్‌ల రూపంలో నే జీతాలు తీసుకుంటారని తెలిపారు. ఆశా వర్కర్ల జీతాలు తక్కువగా ఉన్నప్పటికి వాళ్ళు పనులు చేయడంలో ముందున్నారని అన్నారు. కరోనా సమయంలో ఆశాల సేవలు మర్చి పోలేనివని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ లు ఆశా వర్కర్ల పట్ల మానవతా ధృక్పథంతో. సా ను కూలంగా ఆలోచించి. జియో అటెండెన్స్ యాప్‌ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఆరోగ్య ఆశా కాయకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు మంజుల, ప్రధా న కార్యదర్శి అనిత, నాయకులు జగదేవి, కౌసల్య, ఇందిర, అనూష, శామల, ఊర్మిళ, చంద్రకళ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్లతో బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు బి.కృష్ణయ్య

## దోమ మండలంలో ప్రజాగోస బిజెపి భరోసా శక్తి కేంద్రం



సమావేశంలో మాట్లాడుతున్న కరణం ప్రహ్లాదరావు

**దోమ.పిబ్రవరి 25 ప్రభాతవార్త :**

తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అరాచకాలకు పాల్పడి సామాన్య ప్రజలు అబివృద్ధి చెందడం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు, వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సదానందరెడ్డి, మిట్టపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు దోమ మండల పరిదిలోని దొంగయెన్కెపల్లి, మైలారం గ్రామాలలో ప్రజాగోస. బిజెపి భరోసా శక్తి కేంద్రం కార్నర్ సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భముగ వారుమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందించవలసిన డబుల్ బెడ్ రూములు, ఇంటికో ఉద్యోగం, రైతులకు లక్ష రూపాయల ఋణమాఫీ, దళితులకుమూడుఎకరాల భూమి, ఇప్పటి వరకు ఇవ్వలేదని అన్నారు. దేశంలోకరోనా సమయములో ప్రతి వ్యక్తికి 5 కిలోల ఉచిత బియ్యం ప్రదానమంత్రి నరేంద్రమోడి ప్రజలందరి కడుపు నింపాడని అన్నారు. తెలంగాణలో 35 వేల ఉపాద్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికి స్పందన లేదని విమర్శించారు. చదువుకున్న నిరుద్యోగులకు ఇవ్వవలసిన నిరుద్యోగభృతి మాటే లేదని, మద్యం అమ్మకాల్లో వేల కోట్లు జేబులునింపుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు కరపత్రాలు ఇంటింటికి చేరేవిదంగా కార్యకర్తలు సైనికుల్లాపనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దోమ మండల బిజెపి అధ్యక్షులు శేరిరాంరెడ్డి, జిల్లా కార్యదర్శికేశవులు, హరిక్రిష్ణ, అసెంబ్లీ కన్వీనర్ నర్సి ములు, మండల ఇంచార్జి పెంటయ్యగుప్తా, కిష్టారెడ్డి, ఆంజనేయులు, గోపాల్, నరేంద్ర, మెగులయ్య, బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## యువతికి వినికిడి యంత్రం విరాళం



అన్నోజిగూడ వికలాంగుల కాలనీకి చెందిన యువతికి వినికిడి యంత్రాన్ని అందజేస్తున్న శ్రీ రాజమాత ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ పరిధిలోని వికలాంగుల కాలనీలో వినికిడి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువతికి శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినికిడి యంత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. కాలనీలో నివాసం ఉండే నవీనకు దాదాపు 80 శాతం వినికిడి సమస్య ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతుం డగా శ్రీరాజమాత ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్‌రెడ్డి యంత్రాన్ని శనివారం అందజే సినట్లు తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టామ ని అన్నారు. మున్ముందు మరింత ఉత్సహంతో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని సంస్థ చైర్మన్ అన్నారు.

## లక్ష్మీపల్లి సర్పంచ్ పకీరప్పను పరామర్శించిన ఎమ్మెల్యే



ఆసుపత్రిలో సర్పంచును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కోడంగల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

కోడంగల్ మండలం లక్ష్మీపల్లి సర్పం చ్ పకీరప్పను ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి పరామర్శించారు. హైదరాబాద్‌లోని టిఎక్స్ హాస్పిటల్ బంజారాహిల్స్‌లో లక్ష్మిపల్లి సర్పంచ్ చిన్న పకీరప్పకు ఇటీవల ఆపరేషన్ నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నరేంద ర్‌రెడ్డి శనివారం టిఎక్స్ హాస్పిటల్‌కు వెళ్లి సర్పంచ్‌ను పరామర్శించారు. ఆ యన ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. పకీరప్ప తొందరగా కోలుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, సర్పంచులు పకీరప్ప, సయ్యద్ అంజద్, సాయిలు ఉన్నారు.

## మద్యానికి బానిసై మహిళ మృతి

**కడ్తాల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం మద్యానికి బానిసై మహిళ మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహేశ్వరం మండలం హర్షగూడకు చెందిన మెగావత్ సంగీత (30) అనే మహళతో గత పది సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. ఈ క్రమంలో భార్యాభర్తల గొడవలతో ఇద్దరు విడిపోయారు. అదేవిధంగా ఆమె భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మద్యానికి బానిసైన సంగీత ఇంటివద్ద ఉండకుండా ఎక్కడ పడితే అక్కడ బిక్షాటన చేస్తూ అనారోగ్యం పాలై తిరుగుతుండేది. ఈ క్రమంలో శనివారం కడ్తాల్ సమీపంలోని శ్రీహర్ష వెంచర్‌లో అనారోగ్యంతో సంగీత చనిపోయినట్లు మృతురాలి అన్నా మెఘావత్ దాసు ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిశంకర్‌గౌడ్ పేర్కొన్నారు.

## విద్యార్థులను తల్లిదండ్రులు దగ్గరుండి చదివించాలి

### జిల్లా ఎడ్యూకేషన్ ఆఫీసర్ సుశీంధ్రరావు, ఎమ్ఈవో వెంకటయ్య



**మొయినాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

విద్యార్థులను తల్లిదండ్రులు సాయం కాలం ఇంటి వద్ద కనీసం ఒక గంట నుండి రెండు గంటల మేర దగ్గరుండి పిల్లలను చదివించాలని అన్నారు. శనివారం మొయినాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎమ్ఈవో వెంకటయ్య ఆధ్వర్యంలో పేరెంట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఎడ్యూకే షన్ ఆఫీసర్ సుంద సుశీంద్రరావు హాజరయ్యారు, ఈ సందర్బంగా విద్యార్థుల తల్లి, దండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్దులు బడి నుండి ఇంటికి రాగానే తల్లి, దండ్రులు విద్యార్థుల యొక్క ప్రగతి కోసం రోజు సాయంత్రం దగ్గరుండి కనీసం 1 నుం డి రెండు గంటల పాటు విద్యార్థులను చధివించాలని సూచించారు, ప్రతి నెల 3వ శనివారము విద్యార్థుల తల్లి, తండ్రుల మీటింగ్ ఉంటుందని, తల్లి దండ్రులు విధిగా హాజరుకావాలని అన్నారు, మీటింగ్ వచ్చి పాఠశాల గురించి తెలుసుకుని సంతృప్తి వ్యక్తపరచాలని తెలిపారు, పాఠశాలల్లో ప్రతి ఉపాధ్యా యుడు పిల్లల పట్ట ప్రత్యేక శ్రద్దవహించి, చతుర్విధ ప్రక్రియలు ఉపయోగించి ప్రతి పిల్లవాడికి అర్దమయే రీతిలో చధువు చెప్పాలని అన్నారు, లెక్కలు, కూడికలు, తీసివేతలు, గుణకారము, భాగహరము అలీగే ఇంగ్లీష్ లో చిన్న, చిన్న వాక్యాలు చదవడం, మాట్లాడడం, వచ్చేటట్లు ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక్ష శ్రద్ద తీసుకోవాలని చెప్పారు, అనంతరం పాఠశాలలోని హింది పండి తురాలు సరిత కుమారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎమ్ఎస్ చైర్మెన్ శామీ మ్ బ్యేగం, వైస్‌చైర్మెన్ దమయంతి, పాఠశాల ప్రధానోపధ్యా యులు మోర శ్రీరాములు, మరియు 150 మంది విద్యార్థుల తల్లి, దండ్రులు హజరయ్యారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**నాగారం ఫిబ్రవరి25, ప్రభాతవార్త :** నాగారం మున్సిపాలిటీ ఎస్సీ కాలనీకి చెందిన మునిగడప పద్మ మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తు రెండు సంవత్స రాలుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మరణించింది. ఈవిషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ పంగ హరిబాబు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కౌన్సిలర్

## సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగం



**తలకొండపల్లి ఫిబ్రవరి25, ప్రభాతవార్త :**

సిఎం సహాయనిధి పథకం ఎంతో ఉపయోగ పడుతుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తలకొండపల్లి మండలానికి చెందిన అంజయ్యకు రూ.6వేలు, సునితకి 15వేల రూపాయలు ,సిహెచ్ వెంకటయ్య 60వేల రూపాయల సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్క నిరుపేద సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఫిబ్రవరి25, ప్రభాతావార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన బూరెల సాయమ్మ మరణించడంతో ఈ విషయాన్ని ఎంపిటిసి జోగు రమేష్, చెవిటి విజయ కుమార్, మాజీ ఉప సర్పంచ్ జిల్లెల శ్రీశైలం యాదవ్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసూనత తన ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలు జిల్లెల శ్రీశైలం యాదవ్ రూ.2వేలు ,మరియు గోవిందు శ్రీను రూ.2వేలను మృతురాలి అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జోగు రమేష్, జిల్లల శ్రీశైల యాదవ్, గోవింద్ శ్రీను, చెవిటి విజయ కుమార్, బర్ల చెన్నయ్య, ఆవుల చెన్నయ్య, బూరెల శివ బత్తుల ,మల్లేష్, శివగళ్ల నరసింహ, బూరెల అంజయ్య, నారాయణ ,శ్రీశైలం కొడిగంటి రమేష్ చక్కెర స్త్రయ్య, చల్లపల్లి రాములు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## గట్టుఇప్పలపల్లి తై బజార్లో కాంట్రాక్టర్ ఎక్కువ ధరలు వసూలు

**తలకొండపల్లి ఫిబ్రవరి25, ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో తై బజార్ నిర్వాహకులు గ్రామపంచాయతీ విధించిన ధరల కంటే ఎక్కువ రేట్లు వసూలు చేస్తున్నారని గ్రామానికి చెందిన బోర్ర పాండు వాపోయారు. గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం గ్రామంలో టై బజార్ నిర్వహించేందుకు వేలం వేయడంతో వేలాన్ని దక్కించుకున్న కావలి కృష్ణయ్య ప్రస్తుతం గ్రామంలో తై బజార్ రేట్లు నిబంధనలకు విరుద్ధంగా 5 రూపాయలు విధించిన రేటును 10 రూపాయలు, 10 విధించిన రేటును 20 రూపాయలు, 20 ఉన్న రేట్లు 40 రూపాయలు చొప్పున అధికంగా వసూలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పై విషయంపై అడగగా పొంతనలేని సమాధానాలు తెలుపుతున్నట్లు పాండు తెలిపారు. గ్రామ కార్యదర్శి గ్రామపంచాయతీపై వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని లేనిచో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

### అఖిల భారత గౌడ సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా చంద్‌గౌడ్

**తలకొండపల్లి ఫిబ్రవరి25, ప్రభాతవార్త :**

అఖిల భారత గౌడ సంఘం కల్వకుర్తి నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా ముక్తాల చంద్‌గౌడ్‌ను నియమిస్తున్నట్లు అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కురెళ్ల వేములయ్య గౌడ్ ,అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు ముక్తాల కృష్ణ గౌడ్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కురెళ్ల వేములయ్య గౌడ్ మాట్లాడుతూ...గౌడ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ముక్తాల శంకర్ గౌడ్, పాల్గొన్నారు.

## చిరుధాన్యాల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**కొత్తూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు దత్తత గ్రామమైన గూడూరులో కళాశాల ఆసోసియేట్ డీన్, దత్తత గ్రామ చైర్మెన్ డా.సి.నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ రైతులకు, జడ్పీహెచ్ విద్యార్థులకు అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంను పురస్కరించుకుని చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. దత్తత గ్రామ కన్వీనర్ డా.టి.రమేష్, కన్వీనర్ చిరుధాన్యాల ప్రాముఖ్యతను ఆహారంలో వాటి ఆవశ్య కతను వివరించారు. పీహెచ్‌డి స్కాలర్, పీజెటీఎస్ఏయూ, ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ విభాగ ం కె.ఐశ్వర్య మాట్లాడుతూ.... పౌష్టికాహారం యొక్క విశిష్మ త వాటి ద్వారా చేయగలిగే వివిధ రకాల వంతులు, వాటిని భూజించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పిల్లలకు, అధ్యాపకులకు, రైతులకు అర్థ వం తంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో దత్తత గ్రామ సర్పంచ్ బ్యాగరి సత్త య్య, ఏఈవో కె.అనిత, దత్తత గ్రామ కమిటీ సభ్యులు డాక్టర్ కె.శైలజ, డాక్టర్ పరమేశ్వరి, డా.కె.అరుణ, డా.శకుంతలదేవి, అధ్యాపకులు, గ్రామ రైతులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.


**IN THE COURT OF THE HON'BLE IV ADDL DISTRICT & SESSIONS JUDGE, R.R.DISTRICT, AT: L.B. NAGAR**
**O.S.No. 136 of 2022**

Between:
1. **Mohd. Ameenuddin** S/o Mohd. Sultanubbidin, Aged about 38 years, Occ: Business, R/o H.No. 23-3-39, Sultan Shahi, Awami Hotel, Mogalpura, Charminar, Hyderabad-500002.
2. **Mohd. Raziuddin** S/o Mohd. Sultanubbidin, Aged about 34 years, Occ: Business, R/o H.No. 23-3-38, Sultan Shahi, Mogalpura, Charminar, Hyderabad-500065. **...Plaintiffs**

And

18. **Mohd. Qutubbuddin** S/o Late Mohd. Khaja Hussain, Aged about 46 years, Occ: Business, R/o H.No.8-14-12/5/A, Mylardevpally, Ranga Reddy District.
19. **G.Laxman** S/o G.Ramulu, Aged about 39 years, Occ: Business, R/o H.No.8-14-12/5/A, Mylardevpally, Ranga Reddy District.
20. **Mohd. Rasheed Ali** S/o Zaffar Ali, Aged about 35 years, Occ: Business, R/o H.No.8-14-12/5/A, Mylardevpally, Ranga Reddy District.
21. **Mohd. Akbar Khan** S/o Late Mohd. Mehboob Khan, Aged about 49 years, Occ: Business, R/o H.No.8-14-12/5/A, Mylardevpally, Ranga Reddy District.
22. **Mohd. Saleem Khan** S/o Late Mohd. Mehboob Khan, Aged about 48 years, Occ: Business, R/o H.No.8-14-12/5/A, Mylardevpally, Ranga Reddy District.
**...Defendant No.18 to 22**

Please take notice that the above O.S.No. 136 of 2022 is posted to 02.03.2023, for your appearance i.e., Defendant No.18 to 22, hence you are hereby directed to appear before the above said Hon'ble Court on 02.03.2023 at 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided in your absence, on merits.

//By Order of the Court//

**Sd/- M/s. L. HARISH**
**Advocate**
Flat No.102, 1st Floor, 2-2-1105/37/D, Tilaknagar, New Nallakunta, Hyderabad-44

**PUBLIC NOTICE**

The general public are hereby informed that Our Client **Yarlagadda Venkat Rao,** S/o Yarlagadda Rama Seshagiri Rao, aged about 48 years, Occ: Business, R/o. 11-2, Ashoke Nagar, Beside Akshara School, Pappula Mille Center, Vijayawada (Rural), Kanuru, Krishna, Andhra Pradesh-520007, had entered into an agreement of Sale with Avutu Srinivas Reddy, S/o. Avutu Mallikarjuna Reddy and AvutuUsha Rani, W/oAvutu Srinivas Reddy, for purchase of Plot No. 209, admeasuring to 700 sq.yds, situated in Part No. 24 in Sy Nos. 24, situated in "Snehitha Hills", Phase-II, of Peerancheruvu Village and Gram Panchayath, Rajendra Nagar Mandal, Ranga Reddy District, Telangana, for a valuable consideration.
In case any person or persons have any right or interest in the above property or have any objection for sale of the above said property shall lodge their protest to the undersigned within 10 days from the date of publication of this notice, with all relevant documents in support of their claim failing which my client will complete the sale transaction and no claim shall be entertained thereafter.
This is for the information of all the general public.

**SCHEDULE OF PROPERTY**

All that Plot No. 209, admeasuring to 700 sq yds, situated in Part No. 24 in Sy Nos. 24, situated in "Snehitha Hills", Phase-II, of Peerancheruvu Village, Under Bandalguda Jagir Municipal Corporation, Gandipet Mandal, Ranga Reddy District, Telangana, bounded by: North: Plot No.220, South: 30'- wide road, East: Plot No. 210, West: Plot No. 208.

**M. Hari Vastav, Advocate**
Office at # 8-43/23/1/E/2, Plot No. 115, Srinivas Colony, Uppal, Hyderabad-500039 **Contact: +91-9000926617**

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిసిపి



**తలకొండపల్లి ఫిబ్రవరి25,ప్రభాతవార్త :**
తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను శనివారం శంషాబాద్ డిసిపి నారాయణ రెడ్డి (ఐపిఎస్) ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి క్రైమ్ రేట్,లా అండ్ ఆర్డర్ గురించి వివరాలు సేకరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో డిసిపి మాట్లాడుతూ...ఫ్రెండ్లీ పోలీసు ఎప్పుడు కొనసాగుతుందని పోలీస్ స్టేషన్‌ను వచ్చే వారిని రిసివ్ చేసుకుని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించుటకు కృషి చేయాలని అన్నారు.భూ సమస్యలు వచ్చినప్పుడు ఎస్ఓపి ప్రకారం చూడాలని సివిల్ కేసుల్లో ఇన్వాల్ కావద్దని ఆయన అన్నారు.గ్రామాలలో మొబైల్ టీమ్‌లు మరింత సమర్థవంతంగా పని చేయాలని గ్రామాలలో పోలీసులు విజిట్ చేయాలని సూచించారు.త్వరలో కళాజాత బృందం చేత ఆర్థిక నేరాలు,సైబర్ నేరాలు బాల వివాహాలు పోలీస్ అవగాహన సదస్సులు కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను విశాలమైన స్థలం ఉండడంచే మరిన్ని మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసిపి కుషాల్కర్, ఆమనగల్ సిఐ ఉపేందర్,తలకొండపల్లి ఎస్సై వెంకటేష్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అక్రమంగా కలప రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు

**చౌడాపూర్ ఫిబ్రవరి25,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని వీరపూర్ గ్రామానికి చెందిన రెబ్బనమోని యాదయ్య అనే వ్యక్తి ట్రాక్టర్‌పై అక్రమంగా కలప రవాణా చేస్తుండగా, పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు చంద్రశేఖర్,సత్తయ్య వాహనాన్ని తనిఖీ చేయగా సరైన పత్రాలు,అనుమతి లేనందున ట్రాక్టరును స్టేషన్‌కు తరలించి,డ్రైవర్‌పై కేసు నమోదు చేసి అటవీ శాఖ అధికారులకు కలపతో ఉన్న ట్రాక్టర్‌ను అప్పగించామని ఎస్సై గిరి తెలిపారు.

## కోట్‌పల్లి మండలంలో బ్యాంక్ లింకేజ్ 100 శాతం పూర్తి
## ఏపీయం శివయ్య

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త;**
కోట్‌పల్లి మండలంలో సెర్ప్, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో బ్యాంక్ లింకేజ్‌కు సంబందించిన రుణాలు 100, శాతం పూర్తి అయిందని కోట్‌పల్లి ఏపీయం శివయ్య అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో అయన విలేకర్ల సమావేశం నిర్వహించి అయన మాట్లాడారు. ఈసంవత్సరం కోట్‌పల్లి మండలంలో టార్గెట్,రూ. 22,కోట్ల 80, లక్షలు ఈ యొక్క టార్గెట్‌ను మండలంలో 334, సంఘలకు గాను రూ.22 కోట్ల 87 లక్షలు 100 శాతం పూర్తి అయిందన్నారు. ఈ యొక్క టార్గెట్ వికారాబాద్ జిల్లాలోనే 100 శాతం పూర్తి చేసిన మండలంగా కోట్‌పల్లి గుర్తింపు పోందిదన్నారు. ఈ టార్గెట్ 100, శాతం ఫిబ్రవరి 2023 లోనే పూర్తి చేసిన మండలం సీసీలు, వీఓఏలను జిల్లా అధికారులు ప్రశంసించడం జరిగిందన్నారు. ఈ యొక్క టార్గెట్‌తో పాటు ఎన్‌పీఏ 0.58 శాతంగా మన మండలం గుర్తింపు పోందిదన్నారు. ఇదే కాకుండా డీఆర్‌డీఏ ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలలో కోట్‌పల్లి మండలం జిల్లాలోనే అన్ని విభాగాలలో మొదటి స్థానంలో ఉన్నదని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో సీసీలు బీమ్లానాయక్, గణేష్, అంబుజ, సునీత, సంజీవ్‌కుమార్,హన్మంత్‌రెడ్డి,లు తదితరులు పాల్గోన్నారు,

## కెటిఆర్‌కు సమస్యను విన్నవించిన కొత్తపల్లి గ్రామస్తులు



రిలే నిరహార దీక్షలో పాల్గొన్న సర్పంచ్ హబీబుద్దీన్, గ్రామస్తులు

**యాచారం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆగ్రోఫెడ్ పేరుతో జంతు కళేబరాలతో ఆయిల్ ఉత్పత్తి చేస్తుండడంతో చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో భరించలేని దుర్వాసనతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని, సదరు కంపెనీని మూసివేయాలని గత 24 రోజులుగా గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు నిరహార దీక్షలు చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతూ శనివారం గ్రామస్తులు మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు వీడియో ద్వారా సమస్యను విన్నవించినట్లు గ్రామస్తులు తెలిపారు. మంత్రి స్పందించి సమస్యను పరిష్కరించి గ్రామస్తుల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.

## నేడు మండల కుమ్మర సంఘం ఆత్మగౌరవ సభ

**యాచారం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**
నేడు యాచారం మండల కేంద్రంలో నిర్వహించే కుమ్మర సంఘం ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కొండాపురం శ్రవణ్‌కుమార్, కొండాపురం శ్రీశైలం తెలిపారు. శనివారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఆత్మగౌరవ సభతో సంఘం అభివృద్ధి, ఐక్యత చాటుతుందన్నారు. కుమ్మరులు, సంఘం నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఎంపిపి కొప్పు సుకన్య భాషా, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యలతో పాటు పలువురు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన అల్వాల గ్రామ నాయకులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన సుమారు 50 మంది నాయకులు శనివారం ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్ స్వగ్రామంలో ఆయన స్వగృహం వద్ద అల్వాల గ్రామానికి చెందిన నాయకులకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, నియోజకవర్గంలో ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్‌లు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారని, వారి అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామని వారు పేర్కొన్నారు.



ఎమ్మెల్యే అంజయ్యాయాదవ్‌తో పార్టీలో చేరుతున్న అల్వాల గ్రామ నాయకులు.

# తల్లిదండ్రుల తర్వాతే గురువులు..!

## మీ పిల్లల ఉజ్వల భవిష్యత్ మీ చేతుల్లోనే
## హైస్కూల్ హెచ్ఎం.ఎవి ధీనిష్ వెల్లడి



నందిగామ హైస్కూల్‌లో పేరంట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న హెచ్ఎం దీనిష్

**నందిగామ ఫిబ్రవరి25,ప్రభాతవార్త :**
జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాతే గురువులని మంచి క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యాబోధన చేయడం ఉపాధ్యాయుల బాధ్యత అని నందిగామ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎ.వి దీనిష్ అన్నారు.శనివారం మండల కేంద్రమైన నందిగామ హైస్కూల్‌లో పిల్లల కోసం పేరంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో విద్యార్థుల తల్లీదండ్రులనుద్దేశించి మాట్లాడారు....విద్యాబోధన కోసం పాఠశాలకు వచ్చే ప్రతి పిల్లవాడి నడవడికను పసిగట్టాల్సిన బాధ్యత తల్లీదండ్రులపై ఉందన్నారు.హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు మాట్లాడుతూ..విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ ఉపాధ్యాయులతో పాటు తల్లీదండ్రుల మీద ఉందన్నారు.స్కూల్ ముగించుకొని వచ్చిన తర్వాత పిల్లలు ఎమి చదివారు,ఎమి నేర్చుకున్నారు.హోం వర్కు ఎమిటని అడగాల్సిన బాధ్యత తల్లీదండ్రులపై ఉందన్నారు.ప్రతి రోజు స్కూల్‌కు వెళ్తున్నామని చెప్పి క్లాసులు ఎగగొట్టి చెడు అలవాట్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.ప్రతి నెలలో మూడో శనివారం ఖచ్చితంగా పెరంటు మీటింగ్‌కు తల్లిదండ్రులు హాజరుకావాలని సూచించారు.విద్యార్థులు ఉదయం వేళలో తిన కుండా వచ్చి ప్రేయర్ సమయంలో పడిపోతుండటం విచారకరమని తల్లీదండ్రులు తమ పిల్లలకు స్కూల్ పంపించే సమయంలో టిఫిన్స్ కాని అల్పాహారం కాని తినిపించి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం కోసమే ప్లీనరీ సమావేశాలు

## - టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్
## - రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యం



రాయిపూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులతో వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త) :**
కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేసి దేశంలో, రాష్ట్రంలో పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం కోసమే రాయిపూర్‌లో పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖార్గే ఆధ్వర్యంలో ప్యూహకర్తల ప్లీనరీ సమావేశాలు నిర్వహిస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ఈ ప్లీనరీ సమావేశంలో పార్టీ ప్యూహకర్తలు, పార్టీ అధిష్టానం భవిష్యత్ వ్యూహరచనను పార్టీ నాయకులకు వివరించడం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తలు పనిచేసే విధంగా ఈ సమావేశం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం కోసమే రాయిపూర్‌లో పార్టీ ప్లీనరీ సమావేశాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ సమావేశంలో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం వచ్చిందని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ ఆదేశించడం జరిగిందని ఆయన వివరించారు. రాయిపూర్ ప్లీనరీ సమావేశాలకు తెలంగాణ నుంచి భారీ స్థాయిలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లామని ఆయన మీడియాకు వివరించారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేది పిఆర్‌టియునే

## -పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు



మాట్లాడుతున్న బీరెల్లి కమలాకర్ రావు

**పెద్దేముల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేది పిఆర్‌టియునేనని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లి, మంబాపూర్ మారెపల్లి, ఇందూరు,పెద్దేముల్ గ్రామాలలో ఆయన ప్రచార కార్యక్రమం నిర్వహించిన అనంతరం పెద్దేముల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీరెల్లి కమలాకర్ రావు మాట్లాడుతూ గతంలో నాలుగు పర్యాయములు ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైద్రాబాద్ స్థానంలో యంఎల్‌సి అభ్యర్థులుగా గెలిచింది పిఆర్‌టియునేనని గుర్తుచేశారు.ప్రస్తుత ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటిచేస్తున్న గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలపించాలని విజ్ఞప్తి చేశారు. పిఆర్‌టియు ద్వారానే 30 శాతము పిఆర్‌సి, ఉపాధ్యాయ వయసు పెంపు,సిపిఎస్ ఉపాధ్యాయుల ఫ్యామిలి పెన్షన్, కేజీబివి ఉపాధ్యాయులకు వేతనంలో కూడిన మెటర్నిటి సెలవులు, 10 వేల పిహెచ్ఎస్ఎం పోస్టులు, విశ్రాంత ఉపాధ్యాయులకు 70 నుంచి 75 సంవత్సరాలకు తగ్గని ఫాంటసి పెన్షన్ ఇవ్వడం సాధ్యమైందని అన్నారు. పండిత పీఈటీలకు బదిలీలు, పదోన్నతుల షెడ్యులు తెప్పించిన తరువాతనే గుర్రం చెన్నకేశవరెడ్డికి ఓటు అడుగుతామని అన్నారు. బాష పండిత్‌ల పీఈటిలకు ప్రమోషన్ ఇప్పించే భాధ్యత పిఆర్‌టియుదేనని అన్నారు. భారతదేశంలో 78 వేల సభ్యత్వం గల అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం పిఆర్‌టియునేని అన్నారు. 317 జీఓలతో ఇబ్బంది పడ్డ ఉపాధ్యాయులకు భవిషత్తులో వారి వారి జిల్లాలకు పంపించే భాధ్యత పిఆర్‌టియు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పిఆర్‌టియు సంఘం అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పి.నవీన్ కుమార్, రాష్ట్ర అసొసియేట్ అధ్యక్షులు ద్యావరి నరేందర్‌రెడ్డి,కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి అంజయ్య, గోబ్యానాయక్, రవికాంత్‌రెడ్డి, బందెప్ప, గోపాల్,జిహెచ్ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



అద్వాన్నంగా మారిన బాలాజీనగర్ ప్రధాన రహదారి

**కొడంగల్,ఫిబ్రవరి 25ప్రభాతవార్త :** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో బాలాజీనగర్ రోడ్డు అద్వాన్నంగా మారడంతో ప్రజలు ఇబ్బుందులు పడుతున్నారని మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ అన్నారు.కొడంగల్ ప్రాం తంలో ప్రసిద్ది చెందిన శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర దేవాలయంకు వెళ్ళే బాలా జీనగర్ ప్రధాన రహదారి మధ్యలో గుంతలు ఏర్పడడంతో ఇటు వాహనదారులు అటు పాదాచారులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.వచ్చే మార్చి నెలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగునుండడంతో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## శ్రీనివాస్ రెడ్డికి నివాళులర్పించిన మంత్రి మల్లారెడ్డి



**మేడ్చల్ ఫిబ్రవరి25,ప్రభాతవార్త:**
మేడ్చల్ మండల డబిల్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యర్రవెల్లి శ్రీనివాస్ రెడ్డి మరణించడంతో శనివారం విషయం తెలుసుకున్న మంత్రి మల్లారెడ్డి వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ రెడ్డి పార్థీవ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.నివాళులర్పించిన వారిలో నాయకులు,ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## సిఎం సహాయనిధితో వైద్యచికిత్సకు సాయం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10, 16వార్డుల్లో శనివారం ముగ్గురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద చెక్కులను ఆమె, 10వ వార్డు కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్‌తో కలిసి అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిల్లో చికిత్స చేయించుకోగా వైద్యఖర్చుల కోసం సీఎం ఆర్ఎఫ్‌కు ధరఖాస్తుకు చేసుకున్నారు. 10వ వార్డుకుచెందిన సుమలతలకు రూ.32.500లు, నిహారికకు రూ.10,000లు, 16వ వార్డుకు చెందిన నజీమ్ ఉన్నిసాకు రూ.22,500లు చొప్పున సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. సీఎం ఆర్ఎఫ్ చెక్కులను మంత్రి మల్లారెడ్డి సహకారంతో లబ్దిదారులకు అందిస్తున్నామని చైర్‌పర్సన్ పావని యాదవ్ పేర్కొన్నారు.



సీఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

## సిమెంట్ రోడు పనులు ప్రారంభం
### - హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు



కొనసాగుతున్న రోడ్డు పనులు

**కొందుర్గు, ఫిబ్రవరి 25, (ప్రభాతవార్త) :**
మండల కేంద్రంలో సిమెంట్ రోడు నిర్మాణం పనులు ప్రారంభం కావటంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రములోని 60లక్షల వ్యయంతో పర్గి రోడ్డు నుంచి హనుమాన్ దేవాలం వరకు నిర్మించే సిమెంట్ రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. రోడ్డు నిర్మాణంతో పాటు వెడల్పు అవుతున్నందున కొందుర్గు రూపురేఖలు మారుతాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులను వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సర్పంచు కావలి ఆదిలక్ష్మీయాదయ్య, ఉప సర్పంచి రమేష్‌రెడ్డి, కార్యదర్శి సురేఖ పంచాయతీ సభ్యులు పర్యావేక్షిస్తున్నారు.

## అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ఫిల్టర్ ప్లాంటు ప్రారంభం



అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో వాటర్ ఫిల్టర్ ప్లాంటును ప్రారంభోత్సవం చేసిన ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్ తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుద్ధియైన తాగునీటిని అందించేందుకు ఆర్వో వాటర్ ఫిల్టర్ ప్లాంటును ఏర్పాటు చేసినట్లు గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్ అన్నారు. మండలంలోని అవుశాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ప్లాంటును శనివారం ఉప సర్పంచ్ పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్లాంటును ఏర్పాటు చేసి వినియోగంలోకి తెచ్చినట్లు ఉప సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డి. బిక్షపతి గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు కే. వీరేశం, బొడిగే శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

**కొడంగల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల పరిధిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శనివారం మండల పరిధిలోని అంగడి రాయిచూర్ గ్రామంలో ఆసరా ఫౌండేషన్, శంభు కార్ప్ ఆధ్వర్యంలో ఉషా రాజు హెల్త్ సెంటర్ సమక్షంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300మందికి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవిందు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంతో ఆసరా ఫౌండేషన్, శంభు కార్ప్ సభ్యులు, సోలార్ ప్లాంట్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

















